
PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 278 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 04 అక్టోబర్ 2025

### మద్యం విక్రయాలకు దసరా కిక్కు


2లో

### జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బ్యాటరీల దొంగతనం


3లో

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు


2లో

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

- ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన


2లో



## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు మిగతా2లో...

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

- స్వాగతం పలికిన నేతలు... జమ్మి పూజలో పాల్గొన్న సిఎం



**నాగర్ కర్నూల్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై మిగతా2లో...



## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక


**న్యూఢిల్లీ,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, మిగతా2లో...

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



**హైదరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):**వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని మిగతా2లో...



## హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

కీలక వ్యాఖ్యలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**హైదరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం

రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం

మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు



**చెన్నై,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ మిగతా2లో...


## 103 మంది మావోయిస్టులు లొంగుబాటు


2లో

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం

కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని మిగతా2లో...

# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

- కీలకం కానున్న రానున్న మూడేళ్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** మారుతున్న సమాజానికి అనుగుణంగా చట్టాలు తీసుకుని వచ్చే ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నారని, పాతచట్టాలకు పాతరేయాల్సి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని మిగతా2లో...

# రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**మాస్కో,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

**న్యూఢిల్లీ, అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# 103 మంది మావోయిస్టులు లొంగుబాటు

**చత్తీస్‌గఢ్: అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** గాంధీజయంతి రోజున చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 103 మంది మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు. ఈ పూనా మార్గం అనే కార్యక్రమం కింద తొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి వారు కొత్త జీవితం సాగించేందుకు దోహదపడుతోంది.ఈ కార్యక్రమం కింద ప్రస్తుతం లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తక్షణ సాయంగా కింద రూ.50,000 చెక్కును అందించింది. అయితే ప్రస్తుతం లొంగిపోయిన వారిలో సుమారు 90 మందికిపై రూ. రూ.1.06 కోట్ల రివార్డు ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో చాలా మంది మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, సంస్థలో అంతర్గత విభేదాలు, ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతోనే లొంగిపోయినట్టు అధికారులు తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయ లక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.

# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలసికట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ÷ర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

**• పండగతో భారీగా అమ్మకాలు**



**హైదరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బాపూఘాట్ వద్ద గాంధీ జయంతి వేడుకలు

**- నివళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు**

**హైదరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

# అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్వోబి

**- మేయర్‌తో కలసి ప్రారంభించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్ఓబీ కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ ప్రయాణికులకు ఊరట లభించింది. ఫలక్‌నుమా కరెంట్ ఆఫీస్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి వల్ల చాంద్రాయణ గుట్ట జంక్షన్ నుంచి ఫలక్ నుమా బస్ డిపో వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# వక్ఫ్ ఆస్తులను రక్షించాల్సిన అత్యవసరతపై వరంగల్‌లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు విలేకరుల సమావేశం..




**వరంగల్, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (AIMPLB) వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్, రాయ్‌పురాలో ఒక ముఖ్యమైన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మౌలానా ఫసిహుద్దీన్ ఖాస్మి (కన్వీనర్, AIMPLB వరంగల్), ముహమ్మద్ జలీల్ ఖాన్ (కో-కన్వీనర్), మౌలానా మునవ్వర్ హుస్సేన్, సయ్యద్ సుభానుద్దీన్, ముహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్, మన్సూర్ ఖాన్, అనీస్ అహ్మద్ సిద్ధిఖీ మరియు మౌలానా అతికూర్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు. వర్క్‌షాప్ నివేదిక తాజాగా ఢిల్లీలోని ఇండియా ఇస్లామిక్ కల్చరల్ సెంటర్‌లో AIMPLB ఆధ్వర్యంలో "వక్ఫ్ చట్టం 2025"పై జాతీయ వర్క్‌షాప్ నిర్వహించబ డిందని వివరించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా న్యాయవాదులు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రధాన అంశాలు:** వక్ఫ్ ఆస్తులను రక్షించాల్సిన అత్యవసరతపై డాక్టర్ ఖాసిం రసూల్ ఇలియాస్ హైలైట్ చేశారు. సుప్రీంకోర్టు న్యాయ వాదులు M.R. షంషాద్ మరియు నిజాం పాషా సెక్షన్ 3B మరియు సెక్షన్ 36పై వివరమైన వివరణ అందించారు. వక్ఫ్ ఆస్తులను తక్షణమే ఉమిద్ పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువును పొడిగించేందుకు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిల్లో ప్రత్యేక చట్టపరమైన బృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తేలింది. **వరంగల్ యూనిట్ ప్రతిపాదనలు:** న్యాయ బృందం , వక్ఫ్ చట్టంపై పరిజ్ఞానం ఉన్న న్యాయవాదులు, కార్యకర్తలు. డాక్యుమెంటేషన్ , సర్వే బృందం. రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు, పట్వారీలు, సర్వే నిపుణులు.. ప్రజా సంబంధాల బృందం – మసీదులు, మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రజలతో అనుసంధానం. వక్తలు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ పనులను చిన్న స్థాయిలో మొదలుపెట్టి ట్రస్టీలను ఒప్పించడంతో పాటు అవసరమైతే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసామని తెలిపారు. చివరగా, వక్ఫ్ ఆస్తుల రక్షణ ఉమ్మా భవిష్యత్తుకు అత్యంత అవసరమని, ఈ మిషన్‌లో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రికి ఘన నివాళులు అర్పించిన గంగాడి కృష్ణారెడ్డి...





**హుజూరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ హుజూరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాడి కృష్ణారెడ్డి హాజరై ముందుగా గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనేక దేశాలు నేటికీ ఆయనమార్గాలనుఅనుసరిస్తున్నాయని తెలిపారు. మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ, వాటిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. హక్కుల సాధనకే శాంతితో పోరాటాన్ని బోధించి ఆచరణలో చూపిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులన్నారు. ప్రపంచానికి అహింసా సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం, అనుసరణీయమన్నారు. మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి దేశం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధానమంత్రి అయ్యేనాటికి దేశంలో తీవ్రమైన ఆహార సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో, 1965 ఇండో, పాకిస్తాన్ యుద్ధ కాలంలో దేశాన్ని సమర్థవంతంగా నడిపించారని ఆయన గుర్తు చేశారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో లాల్ బహుదూర్ శాస్త్రి దేశాన్ని అద్భుతంగా ముందుకు తీసుకువెళ్లారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ హుజూరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్ సీనియర్ నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు యాంసాని శశిధర్ బోరగల సారయ్య కొడిమ్యాల పవన్ కొలిపాక వెంకటేష్ క్యాస వెంకటేష్ తుర్పాటి రాజశేఖర్ పర్థం రాము పాల్గొన్నారు.

# ఓ దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

### పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు



**ఖమ్మం ప్రతినిధి, అక్టంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్)** :దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ.. విజయాన్ని చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసులకు గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపి(ఏఆర్) కుమారస్వామి, ఎస్బి ఎసిపి మహేష్, ఏఆర్ఎసిపి సుశీల్ సింగ్, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు,నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ మారణహోమాన్ని మూకుమ్మడిగా ఖండించి అడ్డుకోవాలి








### సీఐటీయూ ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా శాఖ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని మూకుమ్మడిగా ఖండించి అడ్డుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నాడు ఈరోజు సీఐటీయూ ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం న్యూ బస్టాండ్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె,మల్లికార్జున మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ మారణకాండ దాడులు పాలస్తీనా దేశ ప్రజలపై ఇజ్రాయిల్ మారణహోమం చేయటాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు యావత్తు మారణహోమం ఆపాలని కోరుతున్నా ఇజ్రాయిల్ ఏమాత్రం కనికరం లేకుండా చిన్నపిల్లలపై, ఆసుపత్రులు, విద్యా సంస్థలపై, పేద ప్రజల పై,జర్నలిస్టులపై బాంబు దాడులు చేస్తూ అమాయక ప్రజలను పొట్టన పెట్టుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ట్రంప్ వత్తాసుతో ఇజ్రాయిల్ చెలరేగిపోతుందన్నారు. భారత ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ కు అండగా నిలబడటం సిగ్గుచేటు అన్నారు. మరో పక్క అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విదేశీ ఎగుమతులపై సుంకాలు పెంచుతూ మన దేశ విద్యార్థులను నిర్దాక్షిణ్యంగా బేడీలు వేసి అమెరికా నుండి పంపుతున్నారని పేర్కొన్నారు. మన విద్యార్థుల శ్రమను వాడుకుని హెచ్ 1 వీసా పేరుతో లక్ష డాలర్లు కట్టాలంటూ అమెరికా నుండి బయటకు పంపుతున్నా, స్వదేశీ జపం చేసే బిజెపి, ఆర్ఎస్ఎస్ పార్టీలకు ఏమాత్రం పట్టడం లేదన్నారు. ట్రంప్ బారత దేశ ఎగుమతులపై సుంకాలు విధిస్తున్నా, భారత దేశ విద్యార్థులను నిర్దాక్షిణ్యంగా పంపుతున్నా దేశభక్తి వల్లించే బిజెపి, ఆర్ఎస్ఎస్, కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమాత్రం మాట్లాడటం లేదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎగుమతులపై సుంకాలు విదిస్తుండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రధాన మంత్రి మ్రెడీ ప్రభుత్వం మ్నెద్దు నిద్ర పోతుందన్నారు పోతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు,రైమాన్ కార్యదర్శి వెంకటరాజం,మహబూబ్ ఖాన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, రాజయ్య యాదగిరి,ప్రవీణ్,నాయకులు ప్రసన్న, నాగభూషణం,మల్లేశం,శివ,బాలరాజ్ మల్లేశం, యాదగిరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బ్యాటరీల దొంగతనం





**ఖానాపురం, అక్టోబర్ 03(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలం లోని దబ్బీర్ పేట గ్రామంలో చోటు చేసుకుంది. దసరా పండగ సందర్భంగా దబ్బీర్ పేట గ్రామ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గదుల తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. విద్యా పరికరాలకు సంబంధించి 6 బ్యాటరీలు అపహరణకు గురయ్యాయి. అందదా. 60 వేలకు పైగా ఉన్నాయ్ అని ప్రధానోపాధ్యాయులు వెంకటరం తెలిపారు. సమాచారం అందుకున్న ఖానాపురం ఎస్సై ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. నర్సంపేట మండలంలో గత రెండు నెలలుగా దాదాపు 10కి పైగా గ్రామ పంచాయతీల్లోని సోలార్ లైట్లలో బ్యాటరీలు వరుసగా మోటార్లు పై దొంగతనాలు జరుగుతున్నట్లు పోలీస్ స్టేషన్ లకి ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గూగులోతు లక్ష్మణ్ నాయక్

### ● గులాబీ కండువా కప్పి,బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి





**ఖానాపురం, అక్టోబర్ 03(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలానీకి చెందిన భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూగులోత్ లక్ష్మణ్ నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహం నల్లబెల్లిలో విజయదశమి రోజున బిఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , క్లస్టర్ బాధ్యులు సదర్ లాల్ గారు, వల్లపు శ్రీనివాస్ , బాలునాయక్ , మాజీ సర్పంచ్ అశోక్ , బాల కిషన్ ,వెంకన్న మాజీ ఎంపిటిసి పూలు నాయక్ ,మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీరోల్‌లో బిజెపి పార్టీ విస్తృత సమావేశం



**మహబూబాబాద్ జిల్లా సీరోల్ అక్టోబర్0 3 (పీసి డబ్ల్యూ న్యూస్):** మండలం బీజెపి పార్టీ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ కార్యదర్శి నంజాల అశోక్ హాజరయ్యారు. జోగి దిలీప్ అధ్యక్షతనతో వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల గురించి చర్చించుకోవడం జరిగింది. అనంతరం మండల ఎలక్షన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ ఎలక్షన్లలో మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కమిటీ సభ్యులు ఒర్రె యాకయ్య, భూక్యా కృష్ణ, బానోత్ సురేష్, వెంకట రాంనరసమ్మ, సామల శ్రీనివాస్, సుమన్,లను కోరారు. ప్రజలు మన ప్రధాన నరేంద్ర మోడీ పథకాలు చూసి బిజెపి పార్టీని గెలిపేస్తారని నంజల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న రఘు వీరాంజనేయులు వెంకట్ నర్సయ్య రమేష్ శంకర్ తిరుపతి చందు రాజేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ కాపుల్స్ కెఎన్ఆర్ అద్వర్యంలో బాపూజీ 156వ జయంతి వేడుకలు




**గంగాధర అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ పట్టణంలోమహాత్మాగాంధీ గారి 156 వ జయంతి సందర్భముగా ఈరోజు ఉదయం 9.30 గంటలకు కరీంనగర్ లోని హైదరాబాద్ రోడ్డుస్థానిక కోఠి రాంపూర్ గాంధీ చౌరస్తా లో గల గాంధీ విగ్రహం వద్ద వాసవి క్లబ్ కాపుల్స్ జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమం వాసవి క్లబ్ కాపుల్స్ knr అధ్యక్షుడు జిల్లా జగదీష్ గారి ఆద్వర్యంలో నిర్వహిం చాము V వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు జిల్లా రజిత గారు వాగ్దేవిక్లబ్ అధ్యక్షురాలు రూప శ్రీ.కాపూల్ క్లబ్ జనరల్ సెక్రటరీ సుద్దాల వెంకటేష్ ట్రెసరర్ బండ అజయ్ రాం కావున కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సోదరులు, పట్టణ ఆర్య వైశ్య అభ్యుదయ సంఘాల ప్రతినిధులు, వివిధ ఆర్య వైశ్య సంఘాల ప్రతినిధులు, మరియు వైశ్య ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. వాసవీ క్లబ్ కాపుల్స్ కేఎన్ఆర్ జిల్లా జగదీష్ అధ్యక్షులు దసరా సందర్భముగా క్లబ్ సభ్యులు అందరికి మిత్రులకు స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపినారు.

# విజయదశమి రోజున శ్రీ వేంకటేశ్వర కాలనీలో ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం....

**- ఆర్ఎస్ఎస్ పవర్ హౌస్ లాంటిది...**

**- తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి...**






**తిమ్మాపూర్,అక్టోబర్03(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీ వెంకటేశ్వర కాలనీ బస్తీ (అలుగునూర్) లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే ప్రప్రదమంగా శాఖ కార్యకలాపాలను శ్రీవెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలోని చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ శాఖ ను మొదలుపెట్టారు. ఇట్టి శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవుల కుమార్ జి చిన్నారులకు సరదాగా ఆట, పాటలను నిర్వహించి, ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు. శ్రీవెంకటేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు. శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారని తెలిపారు. పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి, దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు.ఈ విజయదశమి కి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎటువంటి సభ్యత్వ నమోదు, ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్ళు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో) ఖ్యాతిగాంచిన జాతీయవాద సంస్థ గా నిలిచిందన్నారు. . ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపిందన్నారు. ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలకు విస్తరించిందనీ చెప్పారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ కు సర్ సంఘ చాలకులుగా పనిచేసిన ఎంతోమంది పెద్దలు ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించడానికి తమ జీవితాలను ధార పోశారని తెలిపారు. రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము, సూర్య నమస్కారములు, యోగ, ఆటలు, కర్ర సాము, సుభాషితాలు, అమృత వచనాలు, సూచనలు, భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ప్రసంగాలు, ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతుంటాయని ఆయన వివరించారు. ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసమని, హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా, భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి, భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల కోసం, దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం, సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారని తెలియజేశారు. సమాజంలోని రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభి ంచారన్నారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ సేవ లక్ష్యంతో ముందుకు కొనసాగుతు ందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్ లక్ష్యం దిశగా కొనసాగుతు న్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిదని, ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉపయోగపడుతు ందో ... ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉపయోగపడే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రధానంగా సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుందనీ, గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాల తో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుంద న్నారు. . హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ ఎస్ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.శ్రీ వెంకటేశ్వర కాలనీ ( అలుగునూరు) శాఖ కొత్త శాఖ ప్రారంభంలో తరుణ20మంది, బాల13మంది, శిశు 2,మహిళ15 లతో పాటు తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు పాల్గొన్నారు




# ఎంఐఎం పార్టీలో మొదలైన స్థానిక ఎన్నికల కోలాహలం..

**ఈనెల 6న ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ఎంఐఎం పార్టీ ఇన్చార్జి యాసర్ అర్ఫాత్..**

**మక్కాకు వెళ్లిన గులాం అహ్మద్ అర్ధాంతరంగా ముగించుకొని ఇండియాకు రాక...**







**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం పార్టీలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం మొదలైంది. సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంఐఎం పార్టీ తొలిసారిగా ఓ అడుగు ముందుకేసింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలను కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి నిలిచేందుకు కసరత్తు ప్రారంభించింది. పట్టణ ప్రాంతాలకు పరిమితమైన ఎంఐఎం పార్టీ ఈసారి పంచాయతీ ఎన్నికల్లో సైతం పోటీ చేసేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎంఐఎం పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లాలోని తమకు అనుకూలంగా ఉన్న పంచాయతీల్లో పోటీ చేసేందుకు స్థానిక నాయకులు నుంచి అభ్యర్థుల వివరాలు సేకరించి నివేదికలు సిద్ధం చేసుకున్నారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఈనెల 6న సోమవారం ఉదయం 11గంటలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసర్ ఆర్ఫాత్ పర్యటిస్తున్నారు. మొదటగా కరీంనగర్ చేరుకొని బైపాస్ రోడ్ నుంచి పెద్దపల్లి జిల్లాకు వెళతారు. అక్కడ రామగుండం గోదావరిఖని పెద్దపల్లి సుల్తానాబాద్ నాయకులతో సమావేశం అయ్యాక మధ్యాహ్నం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ స్థానిక ఎంఐఎం పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం అవుతారు. సాయంత్రం కరీంనగర్ జిల్లా కేంద్రానికి చేరుకొని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాంలో మగ్రిబ్ నమాజ్ అనంతరం కరీంనగర్ మానకొండూర్ హుజురాబాద్ జమ్మికుంట తదితర ప్రాంతాల ఎంఐఎం పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తారు. గత నాలుగు రోజుల క్రితం మక్కా యాత్రకు వెళ్లిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఉమ్రా యాత్రను అర్ధాంతరంగా ముగించుకొని హుటాహుటిన అధిష్టానం ఆదేశాల మేరకు నేడు ఇండియాకు తిరిగి వస్తున్నారు. ఏదిఏమైనా ఎంఐఎం పార్టీలో స్థానికుల స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. ఈ వెనువెంటనే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు సైతం ప్రభుత్వం నిర్వహిస్తే,ఈ స్థానిక సంస్థల ఎన్నికలు తమకు సెమీఫైనల్ గా భావించి పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు దోహదపడు తుందని ఎంఐఎం పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. యాసర్ అర్ఫాత్ కు ఘనంగా స్వాగతం పలికేందుకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో, ఆపార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు సిద్ధమయ్యారు.



# శాసాహబ్ మొహాల్లలో మహ్ఫిల్ హుజూర్ గౌసు సఖ్లయిన్ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం...

**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్యార్వీ షరీఫ్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి నగరంలోని 37వ డివిజన్ పరిధిలో షాసాహెబ్ మొహాల్ల లో నిర్వహించనున్న మహ్ఫిల్ గౌసే పాక్ ఆధ్యాత్మిక సదస్సు (జల్సా) విజయవంతం అయింది. సయ్యద్ షా హాశీరోద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక సదస్సును గత 11సంవత్సరాలుగా నిర్వాహకులు ఖాద్రి వంశానికి చెందిన సయ్యద్ షా మొహియుద్దీన్ ఖాద్రి కమాల్ భాయి, సయ్యద్ షా హాశిరోద్దీన్ ఖాద్రిలు నిర్వహిస్తున్నారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా సయ్యద్ హమ్మాదుల్ హసన్ ఖాద్రి చిస్తీ గద్దీ నషీన్ అజ్మీర్ దర్గాహ్ నుండి హాజరై ప్రసంగించారు. సభాధ్యక్షతగా హజ్రత్ సయ్యద్ షా ఖాజా మోహియుద్దీన్ ఖాద్రి కమాల్ పాషా వ్యవహరించారు. జికర్.. ఫాతెహ ఖానీ ప్రార్థనల అనంతరం గౌసేపాక్ జెండాను ఆవిష్కరించారు. జల్సా అనంతరం లంగరే గౌసేపాక్ పెద్ద ఎత్తున వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సున్నీమర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలానా ఖాజా అలీముద్దీన్ నిజామీ బియబాని, డాక్టర్ సయ్యద్ ఖమరుద్దీన్ ఖాద్రి, సయ్యద్ షా మోహియుద్దీన్ ఖాద్రి, సయ్యద్ తల్లత్ ఖాద్రి, ముఫ్తి సయ్యద్ ఖాజా బాబా ఖాద్రి, సయ్యద్ రహీముద్దీన్ ఖాద్రి, సయ్యద్ బిలాల్ ఖాద్రి, సైఫ్ ఖాద్రి, జామా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షా యూసుఫ్ ఉద్దీన్ ఖాద్రి రియజ్, అబ్దుల్ కరీం జాహిద్, ఉమర్ ఖాద్రి, ఖాజా రబీయుద్దీన్ తదితరులు ఉన్నారు.





## పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు'

**- 3వ సారి ఎన్నికైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెక్రెటరీ సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి ఛైర్మన్ గా లోక్‌సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం

**- ఎంపీ రఘురాంరెడ్డి కృషితో మంజూరు**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ లో చర్చించి, మంజూరు చేయాల్సిందిగా.. గతంలో కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో కేంద్రం స్పందించి మంజూరు చేసింది. కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేటాయించగా.. అందులో ఒకటి భద్రాద్రి జిల్లాకు దక్కింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలప్పుడు ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధికోసం కేంద్రం చొరవ చూపాల్సిన అవసరం ఉందని ఈ మేరకు ముందుకు రావాలని కోరగా చేసిన అభ్యర్థనలు ఫలించాయి. ఎంపీ రఘురాంరెడ్డి చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ నేతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## సామాజిక వేత్త సబ్బని వెంకట్ ఆత్మీయ పరామర్శ...

**- పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్న వెంకట్...**



**హుజూరాబాద్,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ నేత గాలి రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనారు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సామాజిక వేత్త సబ్బని వెంకట్ గాలి రాకేష్ ని పరామర్శించారు.వారికి భరోసాను అందించారు.సబ్బని వెంకట్ నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తారు.నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకు నిరంతరం పరితపించే వెంకట్ హుజూరాబాద్ ప్రాంత ప్రజల మన్ననలను పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్,వేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి బరిలో మాలోత్ భూపాల్ సింగ్ నాయక్

**సీరోలు అక్టోబర్ 03(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ కు,సీరోలు మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి జిల్లా నాయకులు కాలం రవీందర్ రెడ్డి బయోడేటా ను అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ భూపాల్ సింగ్ నాయక్ .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,యూత్ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంగాధరలో గాంధీ జయంతి వేడుకలు



**గంగాధర అక్టోబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు నలుమాచు హరి కిషన్, రేగూరి కరుణాకర్, తంశెట్టి శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, విశ్వనాథం నాగరాజు, పడకంటి సంతోష్, బొడ్ల లక్ష్మీకాంతం, బొడ్ల ప్రవీణ్ కుమార్, బొల్లం ఆంజనేయులు, బోనగిరి రమేష్ , నార్ల రామ్, విశ్వనాథం మహేష్, గుండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### - ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాత్మాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలనిఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గురువారం గాంధీ జయంతి వేడుకలను టీజిఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపోలో ఘనంగా నిర్వహించారు. డిపో గ్యారేజ్ లో ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ... గాంధీ జీ సిద్ధాంతాలు, ఆయన చరిత్రను అనుసరించి ఆయన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఆఫీసర్ ప్రవీణ్, డిపో మేనేజర్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, మెకానిక్ లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాలొన్నారు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు దసరా శుభాకాంక్షలు టిఆర్ఎస్ శ్రేణులు



**వెల్గటూర్,అక్టోబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మండల శాఖ అధ్యక్షులు కల్లూరి రామచంద్రన్ గౌడ్ మరియు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పత్తిపాక వెంకటేష్ తో కలిసి కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు జంబి ఆకు సమర్పించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈశ్వర్ పార్టీ శ్రేణులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అందరు కలిసికట్టుగా పనిచేయాలని ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా కార్యాచరణ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు స్థానిక సంస్థల్లో గుర్తింపు ఉంటుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాయకులు తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనుమాల తిరుపతి, టిఆర్ఎస్ కార్యదర్శి జూపాక కుమార్ వెల్గటూర్ మండల కేంద్ర గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి, యువ నాయకులు పెద్దూరు భరత్ కుమార్, మూగల సత్యం, బద్రి సత్యం, కొప్పుల సురేష్ రవి, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తూడి లచ్చన్న ఆధ్వర్యంలో ఆడపిల్ల బంగారు తల్లి పతకం

**గంగాధర అక్టోబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలో టిఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న గారు తన సొంత గ్రామమైన మల్లాపూర్ లో ఆడపిల్ల బంగారు తల్లి పథకాన్ని 8 3 2023 రోజున లచ్చన్న గారు ప్రారంభించడం జరిగింది ఆ తేదీ నుండి ఇప్పటివరకు గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు తన వంతు సహాయంగా 5016/- అక్షరాల ఐదు వేయిల నూట పదహారు రూపాయలతో సుకన్య సమృద్ధి యోజన పథకం పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసి బుక్కు ఇవ్వడం జరుగుతుంది ఈరోజు లచ్చన్న గారు 14 మంది ఆడపిల్లలకు ప్రొసిడింగ్ పేపర్‌ను అందజేయడం జరిగింది. TL యువసేన సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బాకీకార్డ్ విడుదల చేసిన నర్సంపేట మాజీ ఏమ్మెల్యే పెద్ది




**నర్సంపేట, అక్టోబర్ 03,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా రేపు ఎల్లుండి రెండు రోజులపాటు బాకీ కార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో ఆరూ గ్యారెంటీలు 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి తన మేనిఫెస్టోలో పెట్టి 700 రోజులు గడిచిన ఇప్పటివరకు సంపూర్ణంగా ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు బాకీ పడింది.రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసినా కాంగ్రెస్ పార్టీ. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారు. సరైన సమయంలో రైతులకు యూరియా అందక పంటల దిగుబడి తగ్గి రైతులు పంట నష్టపోవడం జరిగింది. పంట నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎకరాకు 25000 ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఎలాంటి చరణం లేకపోవడం దురదృష్టకరం కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను అమలు చేయని హామీలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు.నియోజకవర్గంలోని మున్సిపాలిటీ మరియు అన్ని మండల కేంద్రాలలో గ్రామాల్లో వార్డుల వారిగా ప్రతి నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి బాఖీ కార్డ్స్ ని పంపిణీ చేస్తూ విధిగా సెల్ఫీలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయవలసిందిగా తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు కోసం వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బాకీ కార్డు చూపించి, హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయవలసిందిగా కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాకీ కార్డ్స్ ను బ్రహ్మాస్త్రంగా ఉపయోగించి కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.

## హరీశ్ రావుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, సిద్దిపేట శాసనసభ సభ్యులు తన్నీరు హరీశ్ రావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాదిరి ప్రిథ్వీరాజ్. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శరెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, శ్రీకాంత్, బాలరెడ్డి, సోమిరెడ్డి,అంజయ్య తదితర పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, సాంప్రదాయ పండుగలు ప్రజల మధ్య ఐక్యతను,ఆనందాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అలాగే పార్టీ బలోపేతం,ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది.

## ఎమ్మెల్యే నాగరాజుకు రాజ భద్రయ్య శుభాకాంక్షలు



**హన్మకొండ అక్టోబర్ 03(పిసిడబ్ల్యు న్యూస్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాసంలో రాజభద్రయ్య ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, మడిపల్లి మాజీ ఎంపీటీసీ కందికొండ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామంచ ఐలయ్య తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుబేదారి పిఎస్‌లో ఘనంగా ఆయుధ పూజ



**హన్మకొండ అక్టోబర్ 03(పిసిడబ్ల్యు న్యూస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ యం. రంజిత్ కుమార్ సిబ్బందితో కలిసి ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, "విజయ దశమి చెడు పై మంచి విజయం సాధించిన రోజు సమాజంలో సత్సంకల్పాలు, సత్ప్రవర్తనలు విజయం సాధించి ప్రతి ఒక్కరూ శాంతి సౌఖ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నాను" అని అన్నారు. అలాగే ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహాత్మా గాంధీ 156వ జయంతి

### • సందర్బంగా గాంధీ విగ్రహనికి ఘనంగా నివాళులు అర్పించిన మైనారిటీ సెల్ ఛైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్..





**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 3(పిసి డబ్ల్యూ న్యూస్):** మహాత్మా గాంధీ 156 వ జయంతి సందర్బంగా నగరంలోని గాంధీ రోడ్ లోని గాంధీ విగ్రహనికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ మరియు ఎస్సీ బీసీ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో పూలమాల వేసి వారికీ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ప్రపంచంలోనె అతి పెద్ద మేధావి వారి కృషి వలనే మనకు స్వతంత్రం వచ్చినది వారి వెంట ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు వెంట వుండి తెల్ల దొరలను తర్మి కొట్టి స్వాతంత్రం తెచ్చినారు, మనము స్వేచ్ఛగా వున్నామంటే వారి కృషి వలనే ఈరోజు కుడా కొందరు దేశ ద్రోహులు వారిని చంపినా వాడిని మంచి మనిషిగా చిత్రికరిస్తున్నారు, గాంధీని వ్యతిరేకముగా పని చేస్తున్న దేశ ద్రోహులు తెల్ల వాళ్ళు చెప్పులు మోసేవాళ్ళు వారి బ్రోకర్లు స్వాతంత్రం ఉద్యమం అప్పుడు కొన్ని కిలోమీటర్ల దూరంలో దాగి ఉండి గాంధీ చెడు కోరుకునేవారు తెల్లవాళ్ళతో ఉద్యమానకి సంబంధం లేని వాళ్ళు ఈరోజు మేము కుడా ఉద్యమకారుల మని చెప్పుకోవటం చాలా సిగ్గు చేటు ఈ మధ్య కాలంలొ కొందరి దేశ ద్రోహుల ఫోటోలను ఉద్యమకారుల ఫోటోల మధ్య పెట్టి వీరు కుడా స్వతంత్ర ఉద్యమంలో ఉన్నారని అబద్దం ఆడుతూ రాబోయే కొత్త తరానికి తప్పు దోవ్వ పట్టిస్తూ అస్సలు ఉద్యమకారుల ఆత్మ క్షోభించే విధంగా కుళ్ళు రాజకీయాలు చేస్తున్న, హిందూ ముస్లింల మధ్య రక్తపాతం చేస్తున్న ద్రోహులని నమ్మవద్దని, మనమందరం మనకు స్వేచ్ఛ స్వతంత్రం ఇచ్చిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడువాలని నమస్కారం పెడుతూ కోరుచున్నాను, ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్, అహ్మద్, దికొండ శేఖర్, ఎండీ చాంద్, నాగ ప్రసాద్, జీడీ రమేష్, ఆమెర్, ఎండీ బషీర్, అబ్దుల్ బారీ, అనిల్, ఖాజా, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కి దసరా శుభాకాంక్షలు

### • శుభాకాంక్షలు తెలిపిన తెలిపిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు,నాయకులు ,కార్యకర్తలు వచ్చి ఎమ్మెల్యేని కలసి జమ్మి బంగారం ఇచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని, ప్రతి ఇంటిలో సిరిసంపదలు అలముకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఎమ్మెల్యేని కలసిన వారిలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనంగా మహ్మద్ గౌస్ పల్లి దసరా వేడుకలు





**ములుగు అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూన్యూస్):** ములుగు జిల్లా మహ్మద్ గౌస్ పల్లిలో దసరా వేడుకలు మత సామరస్యం నిండుగా జరిగాయి. వందల ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం హిందూ, ముస్లింలు కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.తొలుత గ్రామంలోని బొడ్రాయికి సంప్రదాయ పూజలు నిర్వహించి, అనంతరం ఊరేగింపుగా వెళ్లి చంద్రవంక గుర్తు కలిగిన తెల్ల జెండాను ఎగురవేశారు. ఈ జెండా ఎగరేయడం గ్రామంలో శుభకార్యాలకు సూచికగా భావిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, గ్రామంలో శాంతి, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఆచారం మత సామరస్యానికి చిహ్నం. పండుగలు మనుషులను కలుపుతాయి" అని పేర్కొన్నారు.



# బెల్లంపల్లిలో ఘనంగా రావణ దహనం

**• రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి • పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**









**బెల్లంపల్లి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి విజయదశమి పురస్కరించుకొని శనివారం రోజు ప్రభుత్వం నియమించిన గన్ మెన్ ల తుపాకులకు ఆయుధపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని ముందు జమ్మి చెట్టును ఏర్పాటుచేసి ఘనంగా షమీపూజ నిర్వహించటం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఎమ్మెల్యే కు జమ్మి పెట్టి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పట్టణంలోని తిలక్ స్టేడియం మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రావణసుర వద కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని రావణసురుని ప్రతిమను దహనం చేశారు . ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, ఈ పర్వదినం అందరికీ శుభవిజయాలు కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా జీవించాలని అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ గతం లో కంటే భిన్నంగా బెల్లంపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కచ్చితంగా బెల్లంపల్లి అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు.. రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తానని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి, చిలుమల శంకర్, మత్తమరి సూరిబాబు, జక్కుల శ్వేత, ముచ్చర్ల మల్లయ్య, చిప్ప మనోహర్, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ

**బిసిలకు 42శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, ఉపాది, రాజకీయ రంగాలలో అమలుకు, జాగృతి బలోపేతానికి కృషి చేస్తా : గట్టు కరుణ**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవితకు కరుణ సంపూర్ణ మద్దతు, గతంలో కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డగా ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, ఉపాది, రాజకీయ రంగాలలో పరిపూర్ణంగా అమలయ్యేంతవరకు పోరాడతానన్నారు. గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యంయస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సర్వీసు రోడ్లను ఏర్పాటు చేయండి

**• బిజేపి రాష్ట్ర అధ్యక్షులకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి వినతి**



**ఖమ్మం ప్రతినిధి, అక్టంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు, వాగులు, కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ రోడ్ నిర్మాణ విషయంలో జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వినతి పత్రాన్ని కేంద్ర రహదారులు, రవాణా అండ్ హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక అండ్ తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు వినతిపత్రం పంపినారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవరావు తదితరులు ఉన్నారు.

# అన్నదానం మహాదానం

**• కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్**

**• రామన్నపేట కాలనీలోని అయ్యప్పలకు కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం**





**ఖమ్మం ప్రతినిధి, అక్టంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అన్నదానం మహాదానం అని కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటకాలనీలో శుక్రవారం అయ్యప్పలు మాలధారణ చేశారు. మాలధారణ తొలిరోజు పురస్కరించుకుని రామన్నపేట కాలనీలోని బొమ్మస్వామి గుడిలో గొలుసుల తిరుమలరావు గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాగటి ఉపేందర్ మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# సిపిఐ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయండి

**• సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా**




**ఖమ్మం ప్రతినిధి, అక్టంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :**భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ముగింపు సభను పురస్కరించుకుని ఈనెల 5న ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి సమావేశం శుక్రవారం ఏనుగు గాంధీ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో జానిమియా మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు వేడుక డిసెంబర్ 26న జరగనుందని ఈ వేడుకకు సంబంధించి 5న జరిగే ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, అతిథులుగా బినయ్ విశ్వం, కె నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి లతో పాటూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం నగరం నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశాన్ని జయప్రదం చేయాలని జానిమియా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు వరదా నర్సింహారావు, నూనె శశిధర్, జిల్లా సమితి సభ్యురాలు తాటి నిర్మల, ఎస్కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి: హనుమంతరావు

**దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**



**అంబర్ పేట,అక్టోబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా పండుగ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ యాదవ్, నారాయణస్వామి, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, జహంగీర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా పండుగ అందరి కుటుంబాలలో సంతోషాన్ని నిలపాలని ఆకాంక్షించారు. విజయానికి ప్రతిక విజయదశమి అని పేర్కొన్నారు. దసరాపండుగ హిందువుల ముఖ్యమైన పండుగ అని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: మహేష్ కుమార్ గౌడ్

**దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**



**అంబర్ పేట అక్టోబర్03(పిసిడబ్ల్యూ న్యూస్):**పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్ ను పిసిసి ప్రధాన కార్యదర్శులు నాగభూషణం,కొమరయ్య ,కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బడగు, బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వల్ల ఆర్థికంగా, రాజకీయంగా రాణిస్తారన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే: విద్యాసాగర్

**- రాష్ట్ర ప్రజలను చల్లంగా చూడమ్మా**



**ఉప్పల్ అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**విజయదశమి పర్వదినం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం ఉప్పల్ మండల్,చిలుకానగర్ లో నే రెండోవ అతిపెద్ద దేవాలయం శ్రీ చక్ర సహిత పెద్ద అమ్మవారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు విద్యాసాగర్ కాసోజు కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.దేవి శరన్నవరాత్రులు లో భాగంగా 9 రోజులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేయించారు.అర్చకులు దత్త్రేయ శర్మ, మరియు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు,ఉద్యమకారులు, చిలకానగర్ డివిజన్ ప్రజల ఆశాకిరణం,పేదల పెన్నిధిఅంబటి జగదీశ్ ముదిరాజ్ కఠోర దీక్ష తో అమ్మ వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జగదీశ్ ముదిరాజ్ మరియు విద్యాసాగర్ కాసోజు చిలుకానగర్ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలి అని కోరుకున్నారు.

# దంతాలపల్లిలో ఘనంగా దసరా వేడుకలు రావణ వధ

**దంతాలపల్లి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంతో పాటు దాట్ల బొట్లడ పెద్ద ముప్పారం గ్రామాల్లో గురువారం దసరా పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నడుమ చర్యలు తీసుకున్నారు. పలువురు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం...

- చరిత్ర తిరగరాయబోతున్నాం.
- కాంగ్రెస్,బీఆర్ఎస్ లను ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు.
- ఎప్పుడెప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారా? అని నేనూ ఎదురు చూస్తున్నా.
- కాంగ్రెస్ కు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనే సోయే లేదు.
- కోర్టు తిడుతుందని, కేంద్ర నిధులు వస్తాయనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు.
- ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారు.
- తాజా మాజీ సర్పంచులు, మహిళలు, వృద్దులు, రైతులు, యువతే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు.
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం.
- మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత నాది.
- స్టేట్ పార్టీ సర్వేలు చేయిస్తోంది.
- సర్వేల ఆధారంగా గెలుపే ప్రాతిపదికన కార్యకర్తలకు టిక్కెట్లు వస్తాయి.
- టిక్కెట్లు రాకపోయినా బాధపడొద్దు.
- పార్టీ పదవులుసహా ఇతరత్రా అన్ని రకాల సహాయం అందిస్తా.
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...



**కరీంనగర్,అక్టోబర్3(పీసీడబ్ల్యూన్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో సంజయ్ భేటీ,కలిసికట్టుగా పనిచేయాలి.పార్టీకి వెన్నుపోటు పొడిస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే...సంజయన్నా.... సెస్ ఎన్నికల్లో కేటీఆర్ కు చుక్కలు చూపించారు.మీకు జన్మంతా రుణపడి ఉంటాం,సిరిసిల్ల జిల్లా బీజేపీ నాయకుడు సురేందర్ రావు,"అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్... లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి." అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలివి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, తాను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తాజామాజీ సర్పంచులు, రైతులు, మహిళలు, వృద్దులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులే ఈసారి కాంగ్రెస్ ను ఓడించబోతున్నారని, బీజేపీకి వాళ్లే బ్రాండ్ అంబాసిడర్లు కాబోతున్నారని చెప్పారు. అభ్యర్థులకు టిక్కెట్ల కేటాయింపు విషయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని, అందుకోసం ఇప్పటికే సర్వేలు చేయిస్తోందని తెలిపారు. సర్వే నివేదికలను బట్టి గెలుపే ప్రాతిపదికన టిక్కెట్లు వస్తాయని స్పష్టం చేయాలి. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దని, వాళ్లకు పార్టీ పదవులుసహా ఇతరత్రా అన్ని రకాల సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి సత్యనారాయణ, రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...ఈ సమావేశానికి వచ్చిన వాళ్లకు అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్ చెబుతున్నా. లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. నేను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నా. మిమ్ముల్ని ప్రజాప్రతినిధులుగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నా. పంచాయతీలకు నిధులిస్తోంది, అభివృద్ధి చేస్తోంది కూడా కేంద్ర నిధులతోనే. ప్రతి పల్లెలో ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ సహా అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నవి. కేంద్రం నిధులివ్వకపోతే ఎప్పుడో ఆత్మహత్య చేసుకునేవాళ్లని తాజామాజీ సర్పంచులు కూడా చెబుతున్నారు. వాళ్లే మన బ్రాండ్ అంబాసిడర్లు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అన్ని వర్గాల ఉద్యోగులు కాంగ్రెస్ పై కోపంతో ఉన్నారు. మహిళలు, వృద్దులు, రైతులు ఎవరూ ఆ పార్టీకి ఓట్లేసే పరిస్థితి లేదు. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని మోసం చేస్తామన్నారు. రైతు కూలీలకు రైతు భరోసా ఇయ్యలే. రైతులకు కూడా ఒక్కసారే భరోసా నిధులిచ్చారు. ఎన్నికల తరువాత రైతు భరోసా పైసలు కూడా ఎగ్గొట్టబోతున్నారు. అంతెందుకు 22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చారా? ఇయ్యలేదు. ప్రజలంతా కాంగ్రెస్ పేరొత్తితే తిడుతున్నారు. అందరూ బీజేపీవైపు చూస్తున్నారు. ఇగ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి పోలింగ్ బూత్ వద్దకు తీసుకొచ్చి ఓట్లేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా బీజేపీ బలం, బలగం పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పనైపోయింది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ కూడా చేయకుండా చేతులెత్తేసింది. కాంగ్రెస్ కు టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేద్దామంటే అభ్యర్థి కూడా దొరకలే. వందల కోట్లు కుమ్మరించినా కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని గెలిపించుకోలేకపోయింది. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పెరగడమే కాదు, జనమంతా బీజేపీవైపే చూస్తున్నారు. ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం రాదు. నేను సర్వేలు చేయించిన. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై ఈసారి కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేసి సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని కూడా దక్కించుకుందాం. ఈసారి కొత్త చరిత్రను సృష్టిద్దాం. **కాంగ్రెస్ ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నరు** కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు ఎట్లా నిర్వీర్యమయ్యాయో, కేంద్ర నిధులు ఎట్లా డైవర్ట్ అయ్యాయో తాజామాజీ సర్పంచులను అడిగితే వాళ్లే చెబుతారు. చేసిన పనులకు బిల్లులివ్వక పోవడంతో సర్పంచులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా మంది సర్పంచులు అప్పులు చెల్లించలేక ఊళ్లో ముఖం చూపలేక ఊరొదిలి హైదరాబాద్ పోయి కూలీ పనులు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో గ్రామ పంచాయతీలకు నయాపైసా కూడా ఇయ్యలే. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వకపోవడంతో పంచాయతీల్లో పాలన పడకేసింది. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు జరపకుండా కేంద్ర నిధులు ఆగిపోయాయి. గ్రామాల్లో చెత్త తీద్దామంటే ట్రాక్టర్లకు డీజిల్ పోసేటోడు కూడా దిక్కులేదు. పోనీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు దిక్కేలేదు. 1. మహిళలకు ప్రతినెలా 2500, 2.రైతులు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు 3.ఇల్లులేని వారందరికీ ఇండ్లు 4.వృద్దులకు 4 వేల పెన్షన్ పెంపు 5.విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు 6.నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, వీటిలో ఒక్కటైనా అమలు చేశారా? అంటే అదీ లేదు. ఇవిగాక మేనిఫెస్టోలో మరో 420 హామీలను ఇచ్చినా వాటిని గాలికొదిలేసింది. ప్రజలు కాంగ్రెసోళ్లపై తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. ఎప్పుడెప్పుడు ఓడించి బుద్ధి చెప్పాలా? అని ఎదురు చూస్తున్నరు.**బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు వీళ్లే...** ఈ ఎన్నికల్లో తాజామాజీ సర్పంచులు, మహిళలు, రైతులు, వృద్దులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు. ఎందుకంటే ఆ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ద్రోహం చేసింది. ఆ వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదు. ప్రతి ఊరిలో 50 నుండి 90 శాతం మంది కాంగ్రెస్ హామీలకు ప్రభావితులైన వాళ్లే. కాంగ్రెస్ చేసిన మోసాలను మరోసారి వివరిస్తాం. ఆ పార్టీని ఓడిస్తేనే బుద్ధి వస్తుందని, హామీలను అమలు చేయాలనే సోయి వస్తుందనే విషయాన్ని వివరిస్తాం. బీజేపీని గెలిపిస్తే వాళ్ల పక్షాన పోరాడతామనే విషయాన్ని చెబుదాం. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామనే భరోసా కల్పిద్దాం. **పల్లెల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం** ఇది బీజేపీకి అత్యంత మంచి అవకాశం. ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూలత ఉంది. ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీగారి హవా కొనసాగుతోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రం ఇచ్చినవే. ఇదిగాక కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నం. 6 ఏళ్లలో 20 వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చినం. ప్రతి ఊరికి రోడ్లు వేయించినం. బోర్లు వేయించినం. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి పైసలిచ్చినం. కష్టసుఖాల్లో మీకు తోడుగా ఉన్నా. కేంద్ర మంత్రిగా పనిభారం ఉన్నా ప్రతి వారం ఒకటి, రెండ్రోజులు కరీంనగర్ కు వస్తున్నా. మిమ్ముల్ని కలుస్తున్నా. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తూనే ఉన్నా. గ్రామాల అభివృద్ధి కేంద్రంతోనే సాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ ను గెలిపించినా రాష్ట్రం వద్ద పైసల్లేవు. నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఆ పార్టీ గెలిచినా చేసేదేమీ ఉండదు. ప్రతిపక్షనేత కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే వాళ్లు కూడా కాంగ్రెస్ లో కలుస్తారు. లేదంటే ఆ పార్టీ కుమ్మక్కై సొంత ప్రయోజనాలు చూసుకుంటారనే విషయాన్ని ప్రజలకు వివరించండి...**పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే,** స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు టిక్కెట్ల ఎంపిక కోసం బీజేపీ రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోంది. సర్వే నివేదికల ఆధారంగా, గెలుపే ప్రాతిపదికన టిక్కెట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఎవరికైనా టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు. వాళ్లకు పార్టీ పదవులుసహా ఇతరత్రా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తా. దయచేసి టిక్కెట్లు రాకపోయినా పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి. పొరపాటున ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. వాళ్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం.**సంజయన్నా, మీకు జన్మంతా రుణపడి ఉంటాం.** ఈల సమావేశంలో సిరిసిల్ల జిల్లా నాయకులు సురేందర్ రావుతోపాటు గత సెస్ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులు మాట్లాడుతూ "సెస్ ఎన్నికల్లో కేటీఆర్ కు చుక్కలు చూపించారు. మా గెలుపు కోసం మీరు అన్ని రకాల సహాయ సహకారాలందించారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు పూర్తిగాట అండగా నిలిచారు. మేం గెలిచినా కేటీఆర్ అధికార బలంతో బీఆర్ఎస్ ఖాతాలో వేయించారు. అయినా మేం బాధపడలేదు. సంజయన్నా, మీ మేలు జన్మలో మరువలేం. జన్మంతా రుణపడి ఉంటాం"అని పేర్కొనడం గమనార్హం.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్



**చిట్యాల, అక్టోబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**
చిట్యాల మండలం నైన్ పాక గ్రామానికి చెందిన మొకిడి రాజయ్య, మండ కళ్యాణి అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందగా వారికీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 86వేల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వారి ఇంటికి వెళ్లి అందజేసిన చిట్యాల మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెకొల్ల రాజు నాయకులు నాగుల సాంబయ్య యాదండ్ల గట్టయ్య సవటి రవి, తోట్ల రవి మేరుగు తిరుపతి,కొప్పుల తిరుపతి, కట్టెకొల్ల రాజు రత్న తిరుపతి కంకణాల భాస్కర్, గుండు నగేష్,కైరిక రాజు తదితరులు ఉన్నారు

## వైభవంగా శ్రీ భవానీ మాత శోభాయాత్ర



**పరకాల, అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పట్టణంలో శుక్రవారం రోజున దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు. పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకుంకుమేశ్వర దేవస్థానం పూజారి కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ వేదపండితులు సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. 11 రోజులుగా అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు. శోభాయాత్రలో భవాని దీక్షా దారులు, ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహుకరణ



• డా, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

**నర్సంపేట అక్టోబర్ 03(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ టీవీఎల్ సత్యవాణి మేడం ఆదేశాల మేరకు మిని స్టేడియం నర్సంపేట ఇంచార్జ్ కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విజయదశమి పండుగ పురస్కరించుకొని స్టేడియంలో గల కబడ్డీ కోర్టులకు బజరంగీ మూర్తి పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పూజా కార్యక్రమాన్ని ప్రారంభించి, స్టేడియంలో ప్రతిరోజు శిక్షణ పొందుతున్న కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చెడు పై మంచి గెలిచిన రోజు, అధర్మం పై ధర్మం గెలిచిన రోజు ఈ విజయ దశమి అనిమీ జీవితాలలో కూడా చెడు తొలగి విద్యార్థులు ప్రతిరోజు క్రీడా శిక్షణ పొంది మంచి విజయాలు అందుకోవాలని భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని, స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి డివైఎస్ఓ సత్యవాణి కి అభినందనలు తెలియజేస్తూ క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలిపారు. స్టేడియం నర్సంపేట కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత సమావేశం

**దంతాలపల్లి అక్టోబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ గార్డెన్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేశారు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు రానున్న సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఎమ్మెల్యే గారికి పంపించనున్నట్లు మండల పార్టీ బాధ్యులు బట్టు నాయక్ పేర్కొన్నారు. నాయకులు పున్నోటి బాలాజీ తాజా మాజీ సర్పంచ్ కోమినేని రవీందర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నానితో సినిమాకు సుజిత్ క్లాప్



ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పండగకు అందని లాభాల బోనస్...

- పర్మినెంట్ వాళ్లకు వేసి కాంట్రాక్టు కార్మికులకు వేయకపోవడం, ఏమిటో కార్మికులకు సమాధానం చెప్పాలి



**గోదావరిఖని,అక్టోబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 22న, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సింగరేణి చైర్మన్, ప్రకటించిన సింగరేణి లాభాల వాట దసరా పండగకు వేయలేదనీ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, TUCI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి మాటలు నీటి మీద మూటలు అయ్యాయని, గెలిచిన సంఘాలు కూడా కాంట్రాక్టు కార్మికుల బోనస్ మీద పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండగ బతుకమ్మ, దసరా పండుగకు ఇటు జీతాలు పడక అటు లాభాల బొనస్ పడక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనిలిప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఆవేదన వ్యక్తంచేశారు.ఒకే పని ప్రదేశంలో పర్మినెంట్ కార్మికులకు 1,96,000 600 రూపాయల, రెండు రోజుల ముందే బోనస్ వేసి, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించిన 5,500 రూపాయలు సింగరేణి అధికారులు పర్యవేక్షణ లోపం మూలంగా, రామగుండం రీజియన్ లో మెజారిటీ కార్మికులు పండుగకు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఎడల మొదటి నుంచి సింగరేణి యాజమాన్యం ద్వితీయ పౌరులుగా కూడా గుర్తించడం లేదు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కార్మిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి అక్రమాలకు చోటు లేకుండా సక్రమంగా నిజమైన కాంట్రాక్టు కార్మికులకు ఓనర్స్ పంపిణీ వెంటనే జరిగేటి చూడాలని చేస్తున్నాము.


# 'అరుంధతి'లో అనుష్క లా తిరగబడాలి!



లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో నటించాలని ఆశ పడనది ఎవరు? నటిగా ప్రయాణం మొదలు పెట్టిన హీరోయిన్లు అంతా ఓ స్టేజ్కి వచ్చిన తర్వాత ఉమెన్ సెంట్రిక్ చిత్రాల పై ఓపెన్ అవుతుంటారు. వాటిలో ఎలాంటి పాత్రలు పోషించాలన్నది రివీల్ చేస్తుంటారు. కమర్శియల్ చిత్రాలకంటే బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటితే వచ్చే గుర్తింపు మరింత ప్రత్యేకమైనదిగా భావిస్తారు. ఈనేపథ్యంలో కొంత మంది భామలు నాయిక ప్రాధాన్యం గల చిత్రాలను డ్రీమ్ ప్రాజెక్ట్ లను గానూ భావిస్తుంటారు. తాజాగా అందాల రాశీఖన్నా కూడా తన డ్రీమ్ ప్రాజెక్ట్ ఎలా ఉండాలి? అన్నది రివీల్ చేసింది. అరుంధతి%-%లో అనుష్క శెట్టి పోషించిన పాత్రల్లో కనిపించాలని ఉందని తెలిపింది. అలాంటి పాత్రల్లో నటించాలనే ఆశ ఆ సినిమా చూసినప్పటి నుంచి కలిగిందంది. అంతకు ముందు యాక్షన్ చిత్రాలు...మైథలాజికల్ చిత్రాలు చేయాలని ఉండేదని కానీ %-%అరుంధతి%-% తర్వాత ఆలోచన మారినట్లు తెలిపింది. అలాగని ఆ తరహా చిత్రాలకు దూరం కానని...అవకాశం వస్తే వాటిలోనూ నటించాలని ఉందని వెల్లడించింది. అలాగే తనకు ధైర్యం, తెగువా ఎక్కువే అంది. ఎలాంటి పరిస్థితులునైనా ధైర్యంగా ఎదుర్కుంటానంది. తనని భయ పెట్టడం..బెదిరించడం అంత సులభం కాదంది. తనలో కూడా దుర్గామాత, పార్వతిలు ఉన్నారంది. వాళ్లలో ఉండే ప్రేమ, దయగుణంతో పాటు ఆవేశం, ఆగ్రహం ఇలా ప్రతీ భావోద్వేగం తనలో కూడా ఉన్నాయంది. సాధారణంగా కోపం రావడం తక్కువే అయినా వస్తే మాత్రం శివ తాండవం ఆడేస్తానంది. కళ్ల ఎదుట ఎదైనా అన్యాయం జరిగితే దానిపై ఫైట్ చేయడానికి ఎంత మాత్రం వెనకడుగు వేయనంది. అలా తన దృష్టికి వచ్చిన చాలా సమస్యల్ని పరిష్కరించినట్లు తెలిపింది. %ూశ్రీంశీ =ముఎ% - శోభిత స్పెషల్ పోస్ట్.. అలా అనేసుకుందేంటి? %ూఎజవతీఅంవఎవత్% అలాగే ఇండస్ట్రీలో నో చెప్పడానికి కూడా చాలా ధైర్యం కావాలంది. కెరీర్ ఆరంభంలో చాలా మంది చాలా సలహాలు ఇచ్చేవారని..ఇది కచ్చితంగా చేయాలని తనపై ఒత్తిడి తీసుకోచ్చే వారంది. కానీ అవతలి వారు ఎన్ని చెప్పినా? అప్పటికి ఊ కొట్టి ఆ తర్వాత తాను తీసుకునే నిర్ణయంపైనే ముందుకెళ్లినట్లు తెలిపింది. ఎలాంటి కథలు వచ్చినా అవి తన మనసుకు నచ్చితే తప్ప లేదంటే నిర్మొహమాటంగా నో చెప్పేస్తానంది. ఇప్పటి వరకూ పనిచేసిన అన్ని భాషల్లోనూ ఇదే తీరుతో ముందుకెళ్లినట్లు తెలిపింది

# ఆనాడు ఒక్క షో ప్రదర్శన కోసం కష్టపడ్డా

## కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి



రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతల అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2012లో 'తుగ్లక్' అనే సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రిషబ్ శెట్టి నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారి 2016లో 'రిక్కీ' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఆ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని అవార్డులు తెచ్చింది. ఇప్పుడు దీని ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'కూడా అదేస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే.

## బాలయ్య 'తాండవం' మొదలయ్యేది అప్పుడే..


# 'అఖండ 2' విడుదల తేదీ ఖరారు



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమా విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడింది. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ఈ ఏడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. కొన్ని రోజుల క్రితం విడుదల చేసిన టీజర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే సినిమాను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల తేదీ పోస్టర్‌లో బాలకృష్ణ పొడవాటి జుట్టు, గడ్డంతో, ఒంటిపై రుద్రాక్ష మాలలతో, చేతిలో భారీ త్రిశూలం పట్టుకుని అఘోర గెటప్‌లో చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆయన వెనుక మంచుతో కప్పబడిన వాతావరణం ఈ లుక్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చింది.14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాలయ్య కుమార్తె ఎం. తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆది పినిశెట్టి ఒక శక్తివంతమైన పాత్రలో, హర్షాలీ మల్హోత్రా మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. తమన్ అందిస్తున్న నేపథ్య సంగీతం సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## మాస్టర్ ప్లాన్ తో..

# మాస్ రాజా అనార్కలి..!



మాస్ మహారాజ్ రవితేజ నెక్స్ట్ మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార నాగవంశీ నిర్మిస్తున్నారు. మాస్ జాతర సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. ధమాకా హిట్ పెయిర్ మరోసారి మాస్ ఆడియన్స్ కి జాతర శోభ తెచ్చేలా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో కాస్త కన్ఫ్యూజన్ ఏర్పడగా ఫైనల్ గా అక్టోబర్ 31న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈసారి మాస్ రాజా ఫ్యాన్స్ కి కచ్చితంగా మాస్ ఫీస్ట్ అంటున్నారు మేకర్స్. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్.. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ కిషోర్ తిరుమల డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. అనార్కలి టైటిల్ తో వస్తున్న ఈ సినిమాలో కెతిక శర్మ, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కిషోర్ తిరుమల సినిమాలన్నీ చాలా సైలెంట్ గా ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ గా ఉంటాయి. అతను మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చేయడం సంథింగ్ స్పెషల్ గా ఉంది. ఐతే ఈ సినిమా యూరప్ షెడ్యూల్ ఒక్కటి పెండింగ్ ఉందట. త్వరలోనే యూరప్ వెళ్లి అక్కడ లాంగ్ షెడ్యూల్ లో సినిమా పూర్తి చేస్తారట. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. అనార్కలి సినిమా రవితేజ సినిమాల్లో ప్రత్యేకమైన సినిమాగా మరోసారి రవితేజ వింటేజ్ డేస్ ని గుర్తు చేసేలా ఉంటుందని అంటున్నారు. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం.. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం నవంబర్ కల్లా అనార్కలిని కూడా పూర్తి చేసి జనవరి రిలీజ్ కు రెడీ అవ్వాలని ఫిక్స్ అయ్యారు మేకర్స్. రవితేజ అనార్కలి దూకుడు చూస్తుంటే కచ్చితంగా సినిమా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉంది.